


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

ఆదివారం 04 మే 2025

పేజీలు - 8





# మహానాడు స్థలపరిశీలన

**పార్టీ రాష్ట్ర నేత బీద రవిచంద్ర సారధ్యంలో టీడీపీ నిపుణుల బృందం**

**శాటిలైట్ చిత్రాల ద్వారా వివరించిన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి**

**తుది నిర్ణయం అధినేత బాబు, మంత్రి లోకేష్‌దే**



కడప బ్యూరో - మేజర్ న్యూస్

కడప మహానాడు నిర్వహణపై తెలుగుదేశం పార్టీ దూకుడు పెంచింది. టీడీపీ రాష్ట్ర కమిటీ ప్రముఖులు, నిపుణుల కమిటీ రెండు రోజులుగా కడపలో మకాం వేసి సభాప్రాంగణ ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. మిగతా 2పేజీలో

# క్రీడాకారులకు.. లక్కీఛాన్స్!



కడప బ్యూరో - మేజర్ న్యూస్

రాష్ట్రంలో క్రీడాకారులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఎటువంటి రాతపరీక్షా లేకుండా అర్హులైన అభ్యర్థులకు నేరుగా డీఎస్సీ 2025లో అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. ఆ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 421 పోస్టులను క్రీడాకారులకు కేటాయించినట్లు ప్రభుత్వ స్పష్టం చేసింది. దీనికి సంబంధించి దరఖాస్తు ప్రక్రియ ఈనెల 2 శుక్రవారం నుంచే ప్రారంభమైంది. 31వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. కడప జిల్లాకు సంబంధించి 20 పోస్టులను స్పోర్ట్స్ కోటా కింద భర్తీ చేయనున్నారు. ఇప్పటికే రెగ్యులర్ డీఎస్సీలో 705 ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే.

**జిల్లాలో 20 స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు**

**ఎగ్జామ్ లేకుండా మెరిట్ ఆధారంగా ఎంపిక**

**మొదలైన దరఖాస్తుల ప్రక్రియ**

**ఈనెల 31 వరకు దరఖాస్తులకు ఛాన్స్**

**రాష్ట్ర వ్యాప్తంగా 421 ఉద్యోగాలు**

రాష్ట్రంలో మెగా డీఎస్సీ 2025 అభ్యర్థులకు తీపికబురు. ఈ మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో భాగంగా స్పోర్ట్స్ కోటా నోటిఫికేషన్‌ను విజయవాడలోని శాప్ కార్యాలయంలో ఏపీ క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఇటీవల విడుదల చేశారు. క్రీడాకారుల కోసం 421 పోస్టులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. విద్యార్హత కలిగిన అభ్యర్థులకు ఎలాంటి రాతపరీక్ష 2లో

నీట్ పరీక్షకు

# సర్వం సిద్ధం

**ఎన్టీఏ మార్గదర్శకాలను పక్కాగా పాటించాలి**

**ఏర్పాట్లపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కలెక్టరేట్‌లో 08562246344 నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**



కడప ప్రతినిధి మేజర్ న్యూస్:

నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్-2025) ఈ నెల 4 న నిర్వహించడానికి జిల్లాలో సర్వం సిద్ధంచేశాం. తొలిసారిగా జిల్లాలో నీట్ పరీక్ష జరగనుండటంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శనివారం నీట్ పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష చేసి సూచనలు జారీ చేశారు. ఈ టీసీలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఎన్టీఏ మార్గదర్శకాలను, నియమ నిబంధనలను పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కట్టుదిట్టమైన బందోబస్తు నడుమ . మిగతా 2పేజీలో

బొలెరో వాహనం

# బోల్తా



**ఏడుగురికి గాయాలు**

**మహిళ మృతి**

దువ్వూరు, మేజర్ న్యూస్ :

మండలం పరిధిలోని చింతకుంట వద్ద బొలెరో వాహనం బోల్తా పడి పలువురికి గాయాలు అయినట్లు ఎస్సై వినోద్ కుమార్ .. మిగతా 2పేజీలో

## నేటి నుంచి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురు పూజ మహెూత్సవములు ప్రారంభం



4లో

ఈదురుగాలులకు

# మామిడి పంట నష్టం

**100 ఎకరాల్లో దెబ్బతిన్న మామిడి పంట**

**జడ్పీటీసీ శివ ప్రసాద్ రెడ్డి**



చక్రాయపేట మేజర్ న్యూస్:

మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఈదురుగాలులకు మామిడి రైతులు కుదేలయ్యారు. మండల పరిధిలోని కుప్పం .. మిగతా 2పేజీలో

## బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్ కోసమే కిశోరి వికాసం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** యుక్త వయసులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తుకు 'కిశోరి వికాసం' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని జెండా మాను వీధి అంగన్వాడి సెంటర్లో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగేశ్వరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 2 వ తేదీ నుండి జూన్ 10 వ తేదీ వరకు జరిగే కిషోరి వికాసం వేసవి సెలవుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు 11 నుండి 18 సంవత్సరాల అమ్మాయిలకు ఒకరికొకరు పరిచయ కార్యక్రమం మరియు భవిష్యత్తు లో వారు నిర్దేశించుకోబేయే లక్ష్యాలు గురించి అవగాహన కల్పిస్తూ, వ్యక్తుల మధ్య సత్సంబంధాలు ఎలా ఉండాలి అన్న విషయం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది అంజనా, భాను, ఏఎన్ఎం సోమేశ్వరి, అంగన్వాడీ కార్యర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు మామిడి పంట నష్టం

(మొదటి పేజీ తరువాయి)

మహాదేవపల్లి గ్రామాలలో మామిడి చెట్లు పూర్తిగా విరిగిపోయాయి. మామిడికాయలు నేలరాలాయి దాదాపుగా 90 ఎకరాలలో మామిడి పంటకు నష్టం జరిగిందని 45 టన్నుల మేర మామిడికాయలు పూర్తిగా రాలిపోయాయని హార్టికల్చర్ ఆఫీసర్ రెడ్డయ్య తెలిపారు. అలాగే 15 ఎకరాలలో మామిడి చెట్లు కూకటివేళ్లతో సహా నేలమట్టమయ్యాయని అన్నారు. ఒక్కసారిగా వచ్చిన అకాల వర్షాలకు మామిడి పంట దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మహాదేవపల్లె , గొట్లమిట్ట, కుప్పం గంగారపు వాళ్ల పల్లె గ్రామాలలో అధిక శాతం మామిడి పంట నష్టం జరిగిందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా టాంకర్లతో 800 రూపాయలు పెట్టి నీటిని కొనుగోలు చేసి మామిడి చెట్లను రక్షించుకున్నమని అకాల వర్షాల కారణంగా మామిడి పంట నష్టం జరగడం కల్చివేస్తుందని రైతులు కన్నీరు పర్యంతమయ్యారు. చక్రాయపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మహానాడు స్థలపరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా చింతకొమ్మదిన్నె మండలంలో స్థలపరిశీలన చేశారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి రాష్ట్ర నేతలకు శాటిలైట్ మ్యాప్ ద్వారా స్థల అనుకూలతను వివరించారు. బహిరంగసభ, పార్కింగ్, వసతి వంటివాటిపై చర్చించారు. తెలుగుదేశం పార్టీ ఈనెల 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు మహానాడు కార్యాక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది. మొదటిసారి మహానాడుకు కడప వేదిక కానుంది. దీంతో జిల్లా నేతలకు ఇది సవాల్‌గా మారింది. ఇప్పటికే టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కడపలో పర్యటించి మహానాడు ప్రాంగణ స్థలాలను పరిశీలించారు. అనుకూలత.. ప్రతికూలత అంశాలపై పార్టీ అధినేత, సీఎం చంద్రబాబుకు పల్లా నివేదిక అందజేశారు. అందులో భాగంగా నిపుణుల కమిటీ శనివారం కడపలో పర్యటించింది. పార్టీ రాష్ట్ర నేత ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర సారధ్యంలో నిపుణుల కమిటీ సభ్యులు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో చింతకొమ్మదిన్నె మండలంలోని చెర్లోపల్లి, పబ్బాపురం పరిసరాల్లోని స్థలాలను పరిశీలించారు. జయరాజ్ గార్డెన్ ఆ పరిసర ప్రాంతంలోని స్థలాన్ని పరిశీలించారు. వసతి కోసం పలు కళ్యాణ మండపాలను చూశారు. మహానాడు సభ, భోజన వసతులు, పార్కింగ్ ప్రదేశాలు ఏ ప్రాంతాలు అనుకూలంగా ఉంటాయనే దానిపైచర్చించారు. నగర సమీపంలోని బిల్టప్ పుత్తా ఎస్టేట్‌కు చేరుకుని మహానాడు ప్రాంగణాలపై పూర్తి స్థాయిలో చర్చించారు. వీటికి సంబంధించిన అంశాలను ఎమ్మెల్యే పుత్తా చైతన్య శాటిలైట్ మ్యాప్ ద్వారా రాష్ట్ర నేతలకు, నిపుణుల కమిటీకి వివరించారు. పార్టీ శ్రేణులకు, నేతలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా సమావేశంలో చర్చించారు. అయితే దీనిపై అధినేత చంద్రబాబు, మంత్రి నారాలోకేష్‌తో చర్చించిన మీదటే తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ స్థల పరిశీలనలో ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామ్ గోపాల్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఎస్.గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# క్రీడాకారులకు లక్కీఛాన్స్!

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా ఉద్యోగాలు ఇస్తామని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అర్హత కలిగిన క్రీడాకారులంతా డీఎస్సీకి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ మొదలైంది. మే 2వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆన్ లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. క్రీడా రంగంలో అభ్యర్థుల ప్రతిభ, సీనియారిటీ ఆధారంగా అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు. ప్రభుత్వ స్పోర్ట్స్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. క్రీడాకారుల ప్రతిభకు గుర్తింపు ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రకటించింది. ఏపీ మెగా డీఎస్సీ 2025 నియామకాల్లో భాగంగా క్రీడాకారులకు 3 శాతం హారిజాంటల్ రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఈసారి ప్రభుత్వం ఏపీ మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్‌లో చాలా మార్పులు చేసింది. ఏ యాజమాన్యం కింద ఉన్న పాఠశాలల్లో ఉద్యోగం కావాలో ముందుగానే ఆప్షన్ ఇవ్వాల్సి చేసుకోవాల్సి ఉంటుంది. సర్టిఫికెట్లు కూడా అప్లోడ్ చేయమని మొదట చెప్పారు. దీంతో అభ్యర్థులు గందరగోళంలో పడ్డారు. చదువును కీలకమైన టైంలో పక్కనపెట్టి సర్టిఫికెట్ల కోసం కార్యాలయాలు, కాలేజీలు, యూనివర్శిటీల చుట్టూ తిరగడం ఏంటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షల మంది అభ్యర్థులు ప్రభుత్వానికి తమ గోడు చెప్పుకున్నారు. సమయం వృథా అవుతుందని వాపోయారు. దీంతో అందరి అభ్యర్థన ఆలకించిన ప్రభుత్వం సర్టిఫికెట్ల అప్‌లోడ్‌ను ఆప్షనల్‌గా చేసింది. అంటే సర్టిఫికెట్లు ఉన్న వాళ్లు మాత్రమే అప్‌లోడ్ చేయాలని.. ఇది కచ్చితమైన రూల్ కాదని వెసులుబాటు కల్పించింది. తర్వాత అయినా అప్‌లోడ్ చేయవచ్చని సూచించింది. కడప జిల్లాకు సంబంధించి స్పోర్ట్స్ కోటా కింద 20 పోస్టులు కేటాయించారు. ఇందులో స్కూల్ ఎడ్యుకేషన్ కింద 19, మున్సిపల్ స్కూళ్లకు సంబంధించి 1 పోస్టును భర్తీ చేయనున్నారు. ఈపోస్టులకు ఎటువంటి రాతపరీక్షా ఉండదు. అభ్యర్థుల విద్యార్హతలు, స్పోర్ట్స్ మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఇక జిల్లాల వారీగా చూస్తే అనంతపురం 22, చిత్తూరు 41, ఈస్ట్‌గోదావరి 38, గుంటూరు 33, వైయస్ఆర్ కడప 20, క్రిష్ణ 34, కర్నూలు73, నెల్లూరు 17, ప్రకాశం 20, శ్రీకాకుళం 16, విశాఖపట్నం 32, విజయనగరం 10, వెస్ట్‌గోదావరి 29 ఉన్నాయి. ఈ ఖాళీలను ఆయా జిల్లాల క్రీడాకారుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

**ఇప్పటికే ప్రకటించిన డీఎస్సీ ఖాళీల వివరాలివే..**

ఈ మెగా డీఎస్సీ 2025లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనుంది. వీటిలో జిల్లా స్థాయిలో 14,088 పోస్టులు ఉన్నాయి. ఇందులో అన్ని రకాల ఎస్జీటీ పోస్టులు 6,599 ఉన్నాయి, స్కూల్ అసిస్టెంట్లు 7,487, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు కలిపి 14,088 పోస్టులు ఉన్నాయి. ఇక రాష్ట్ర, జోనల్ స్థాయిలో 2,259 పోస్టులు భర్తీ చేయనున్నారు. ఇందులో జోన్-1లో 400, జోన్-2లో 348, జోన్-3లో 570, జోన్-4లో 682 పోస్టులు ఉన్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు, పురపాలక పాఠశాలల్లో మొత్తం 13,192 పోస్టులు, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 881 పోస్టులు, జువెనైల్ పాఠశాలల్లో 15 పోస్టులు, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే బధిరులు, అంధుల పాఠశాలల్లో 31 పోస్టులు ఉన్న విషయం తెలిసిందే.

## బొలెరో వాహనం బోల్తా

(మొదటి పేజీ తరువాయి)



తెలిపారు. శనివారం దువ్వూరు మండలం హైవే రోడ్డు లోని చింతకుంట గ్రామం వద్ద మధ్యాహ్నం సుమారు సాయంకాలం 4:30 గంటల సమయంలో దువ్వూరు మండలంలోని చింతకుంట గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మైదుకూరు మండలం నల్లపురెడ్డిపల్లె గ్రామానికి చెందిన కొంతమంది భక్తులు మొక్కుబడి నిమిత్తం నంద్యాల జిల్లా అహోబిలాన్ని సందర్శించి తిరిగి వస్తుండగా, వారు ప్రయాణిస్తున్న బొలెరో వాహనం డ్రైవర్ నిర్లక్ష్యంతో వాహనాన్ని వేగంగా నడుపుతూ స్పీడ్‌ను కంట్రోల్ చేయలేక రోడ్డుకు ఎడమవైపు పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు పెద్దలు మరియు ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి. అదే వాహనంలో ప్రయాణిస్తున్న కానే చిన్న కొండమ్మవయస్సు 45 సం.లు, (భర్త: కానే చిన్న ఓబులేసు), మరణించినది. వీరందరిది మైదుకూ రు మండలం నల్లపురెడ్డిపల్లె గ్రామానికి చెందినవారు. గాయపడినవారిని మెరుగైన వైద్యం కోసం కొంతమందిని కడప రిమ్స్ ఆసుపత్రికి, మరి కొంతమందిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడమైనది. ఈమెకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు.

# నీట్ పరీక్షకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

పరీక్ష నిర్వహించాలన్నారు.పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించాలన్నారు.పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు మౌలిక వసతులైన టాయిలెట్స్, త్రాగునీరు ఉండేలా చూసుకోవాలన్నారు..ప్రతి పరీక్ష కేంద్రంలో ఏఎన్ ఎం, మెడిషన్స్ 108 వాహనాన్ని అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్ చైర్లను, సహాయకులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రానికి క డిప్యూటీ కలెక్టర్ ను ఇన్చార్జిగా నియమించామని తెలిపారు. ఈ పరీక్ష నిర్వహించడానికి నియమించిన అధికారు లందరూ వారికి అప్పగించిన విధులను తూచా తప్పకుండా నిర్వర్తించాలని ఆదేశించారు

**8 సెంటర్లు...2428 మంది విద్యార్థులు...**

జిల్లాలో మొత్తం ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఇందులో ప్రొద్దుటూరులో రెండు పరీక్ష కేంద్రాలు, కడప జిల్లా కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఉన్నాయి.ఈ పరీక్షల్లో మొత్తం 2428 మంది విద్యార్థులు హాజరకానున్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని సూచించారు.

**సమయం.. నిబంధనలు...**

మే 4 తేదీ ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30లోగా కేంద్రంలోకి అనుమతిస్తారు. మధ్యాహ్నం 2 నుం చి 5 వరకు పరీక్ష జరుగుతుంది. రెండు దశల్లో తనిఖీలు నిర్వ హిస్తారు. అభ్యర్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూ డదు. గాజులు, చెవి దిద్దులు, ఆభరణాలు, వాచ్, హ్యాండ్బ్యాగ్, బెల్టు, టోపీ, రుమాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటివి తీసుకురా కూడదు. పెన్నులు పరీక్ష కేంద్రంలోనే ఇవ్వడం జరుగు తుంది.

**పరీక్ష కేంద్రాల వివరాలు...**

ప్రొద్దుటూరు పరిధిలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్, (మెయిన్), టి.బి రోడ్ ప్రొద్దుటూరు, వైయస్సార్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ యోగి వేమన యూనివర్సిటీ, కొర్రపాడు రోడ్డు, ప్రొద్దుటూరు

**కడప నగర పరిధిలో ఆరు పరీక్ష కేంద్రాలు..**

ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, నాగరాజు పేట, కడప, ప్రభుత్వ జూనియర్ కళాశాల, (గర్ల్స్) హెడ్‌పోస్ట్ ఆఫీస్ ఎదురుగా కడప, మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, ఎంసిహెచ్ఎస్ మెయిన్స్,అన్నమయ్య సర్కిల్ దగ్గర కడప, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, కడప, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం,చిన్న చౌక్, కడప, వై ఆర్ జెడ్పిహెచ్ స్కూల్ (గర్ల్స్), జడ్పీహెచ్ఎస్ కాలనీ, చిన్నచౌక్,కడప

**విద్యార్థులకు రవాణా ఏర్పాట్లు..**

ప్రొద్దుటూరు, కడప పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవ డానికి జిల్లా యంత్రాంగం ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసింది.

కడప డిపో:- కడప డిపో వారు కేంద్రీయ విద్యాలయము, రిమ్స్ సెంటరు వరకు ఉదయము 11.00 గంటలకు మరియు 11.30 గంటలకు రెండు బస్సులను నడపడము జరుగుతుంది. బద్వేల్ డిపో నుండి కడపలోని పరీక్షా కేంద్రాల వరకు ఉదయము 09.00, 09.30 మరియు 10.00 గంట లకు మూడు ప్రత్యేక బస్సులు నడపడము జరుగుతుంది. బద్వేల్ డిపో నుండి ప్రొద్దుటూరు కు ఉదయము 9.30 మరి యు 10.00 గంటలకు రెండు ప్రత్యేక బస్సులు నడపబ డుతుందని, పులివెందుల డిపో నుండి కడపకు ఉదయము 8.30, 09.00 మరియు 9.30 గంటలకు మూడు ప్రత్యేక బస్సులు నడపబడును. పులివెందుల డిపో నుండి ప్రొద్దు టూరుకు ఉదయము 08.40, 8.55, 09.10 మరియు 09.25 గంటలకు నాలుగు ప్రత్యేక బస్సులు నడపడము జరుగును. జమ్మలమడుగు డిపో నుండి కడపకు ఉదయము 09.00 మరియు09.30 గంటలకు బస్సులు నడపబడును.

ప్రొద్దుటూరు-కడప మరియు కడప -ప్రొద్దుటూరు వైపుకు ప్రతి అర గంటకు ఒక బస్సు కలదు.మరియు కడప మరియు ప్రొద్దుటూరు బస్ స్టేషన్ల యందు పరీక్ష వ్రాసే అభ్యర్థుల కొరకు "హెల్ప్ డెస్క్"ఏర్పాటు చేయడమైనది.

**కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు..**

నీట్ పరీక్ష 2025 సందర్భంగా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమాచారం కావాలన్నా ఈ 08562246344 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు..

# బాల బాలికలకు ఆధార్ నమోదు సద్వినియోగం చేసుకోండి

## పురపాలక కమిషనర్ రాముడు



**పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్దేశించిన సచివాలయాలలో సచివాలయ పరిధిలోని అంగన్వాడి సెంటర్లలోని బాల బాలికలకు ఆధార్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న ఆధార్ కార్డులు ఇంకా చాలా వరకు బయోమెట్రిక్ అప్డేషన్, డాక్యుమెంట్స్ అప్డేషన్ పెండింగ్ ఉన్నందున ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారం ఆధార్ స్పెషల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 5న పెద్ద రంగాపురం సచివాలయం, ఆరవ తేదీన సీయోను పురం సచివాలయం, 7న బయమ్మ తోట, 8న మిస్సమ్మ బంగ్లా, 12న గుంత బజార్, వెంకటాపురం సచివాలయం, 13న బాకరాపురం ప్రశాంతి నగర సచివాలయం, 14న నగరి గుట్ట, అంకాళమ్మపేట సచివాలయం, 15న రాజీవ్ కాలనీ,పెద్ద కొండప్ప కాలనీ సచివాలయాలు ఆధార్ నమోదు కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఆధార్ నమోదు కేంద్రాలలో ఆధార్ సంబంధిత సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# హైకోర్టు జడ్జీలను కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కడప జిల్లా కోర్టు ఆవరణలో శని, ఆదివారాల్లో జరుగుతున్న జ్యుడిసియల్ వర్క్ షాప్, జ్యుడిసియల్ కాన్ఫరెన్స్ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన.. గౌరవ రాష్ట్ర హైకోర్టు జడ్జీలు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, బి.వి.ఎల్.ఎన్. చక్రవర్తిలను శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. వారితో పాటు కడప జిల్లా అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి డా. సి. యామిని, జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్‌లు గౌరవ హైకోర్టు జడ్జీలను కలిశారు.

# మార్క్స్ చిత్రాల ప్రదర్శనకు తరలిరండి

## ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ప్రపంచ మానవాళి విముక్తి సిద్ధాంతాన్ని కార్మిక వర్గానికి అందించిన మార్క్సిస్టు మహానేత,తత్వవేత్త, ఆర్థికవేత్త, సామాజికవేత్త, పాత్రికేయుడు మరియు సోషలిస్టు విప్లవకారుడు. కామ్రేడ్ కారల్ మార్క్స్ వర్ధంతి సందర్భంగా సోమవారం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ చిత్రాలను నగర పురవీధులలో ప్రదర్శింపబడుతున్నాయని, ఈ ప్రదర్శనలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు మేధావులు నగర ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తన కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 1818లో జర్మనీలోని ట్రైయర్ నిర్మించిన కారల్ మార్క్స్ 2007 సంవత్సరాల తర్వాత కూడా ప్రపంచ వ్యాప్తంగా కారల్ మార్క్స్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు వాడ వాడలా నిర్వహిస్తున్నారంటే ప్రపంచాన్ని ఎంత ప్రభావితం చేశాడో, ఆయన రాసిన క్యాపిటల్ ప్రపంచ ప్రజలకు ఈరోజు ఎంతగా ఉపయోగపడుతుందో అలాంటి ఒక మహనీయుని నగర ప్రజలకు మరొక మారు వీధులలో ఆయన చిత్రాలను రేపు సోమవారం కడప కోటిరెడ్డి సర్కిల్ నుండి ఎర్ర ముక్కపల్లి, రాజీవ్ పార్క్ వరకు ప్రదర్శన, అనంతరం సభ నిర్వహిస్తున్నామని ప్రదర్శన, సభలో కమ్యూనిస్టు పార్టీలు, నాయకులు కార్యకర్తలు మేధావులు ఉపాధ్యాయులు ఉద్యోగులు విద్యార్థులు కార్మికులు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిద్ధరామయ్య ప్రసాద్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కి సమ్మె నోటీసు ఇచ్చిన మున్సిపల్ కార్మికయూనియన్ నాయకులు..!

## కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి – మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**బద్వేలు, మేజర్‌న్యూస్ :** కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ -ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్ల సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2025 మే 20వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె, మున్సిపల్ రంగంలోని ఉద్యోగ- కార్మికుల సమస్యల పరిష్కారానికై మే 21,22 తేదీలలో సమ్మె నిర్వహించుటకై మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి బద్వేలు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆయన కార్యాలయము నందు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు కాలువ నాగేంద్రబాబు మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్రం రాక పూర్వమే బ్రిటీష్ కాలం లోనే ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం-1926, వర్క్ మెన్ కంపెన్సేషన్ యాక్ట్-1923, వేతనాల చెల్లింపు చట్టం-1935 తో సహా కనీస వేతనాల చట్టం-1948, బోనస్, గ్రాట్యూటీ, ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చివేసిందని,ఈ లేబర్ కోడ్స్ వలన సంఘము పెట్టుకునే హక్కును, సమ్మె హక్కును నిర్వీర్యం చేస్తున్నాయని, ఉద్యోగ విధానంలో ఫిక్స్ డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానం ద్వారా ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మార్చి వేస్తాయని,వేతనాల కోసం బేరసారాలాడే హక్కులను కార్మికులు కోల్పోతారని, ఇంతటి ప్రమాదకరమైన లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని,మన రాష్ట్రంలో ఆప్కాస్ సంస్థను రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు కార్మికులను అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, మునిసిపల్ పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్, ఎన్.ఎం.ఆర్, డైలీ వేజ్, కోవిడ్, క్లాప్ డ్రైవర్లకు జీవో ఎంఎస్ నెంబర్ 36 తేదీ:- 01-03-2024 ప్రకారం జీతాలు పెంచి చెల్లించాలని, వయో పరిమితిని ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే 62 సంవత్సరాలకు పెంచాలని, గత రాష్ట్రవ్యాప్త 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలైన రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్ గ్రేషియా పెంపు, దహన సంస్కారాలకు 15 వేల నుండి 20వేలకు పెంపు, సంక్షేమ పథకాల అమలు, మున్సిపల్ స్కూల్ స్వీపర్స్‌కు కనీస వేతనాల అమలు, పర్మినెంట్ ఉద్యోగులకు డిఏ, సరెండర్ లీవ్‌ల బకాయిల చెల్లింపు, సిక్కు డెత్, రిటైర్మెంట్ పోస్టుల భర్తీలో కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, తదితర డిమాండ్ల పరిష్కారానికై 2025 మే 20వ తేదీ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెతో పాటు మే 21,22 తేదీలలో మున్సిపల్ కార్మికులు సమ్మె పోరాటంలో పాల్గొంటున్నారని ఇప్పటికైనా కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంఘ నాయకుల్ని చర్చలకి ఆహ్వానించి సమ్మె నివారణ చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సమ్మె మూలంగా ప్రజానీకానికి ఎదురయ్యే ఇబ్బందులకు అసౌకర్యానికి కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శాం ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, కార్యదర్శి బద్వేల్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి కాలువ శివకుమార్, కమిటీ సభ్యులు తెళ్ల కిరణ్, ఇండ్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో ఉనికి కోసం జగన్ రైతులకు పార్టీ తరపున పరిహారం

### కాంట్రాక్టర్లకు జగన్ రెడ్డి బిల్లులు ఇవ్వకపోవడం వల్లే కొన్ని నిర్మాణాలు పెండింగ్
### లింగాల మండలం వైకాపా నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడండి – బీటెక్ రవి గురించి మాట్లాడే స్థాయి మీకు లేదు
### టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల లోఉనికి కోసం జగన్ లింగాల మండల రైతులకు పార్టీ తరపున పరిహారం ఇస్తున్నారని, లింగాల మండలం వైకాపా నాయకులు బీటెక్ రవిని విమర్శించే స్థాయి వారికి లేదని, మాటలు మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని, తొందరలో ప్రజలే మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు బ్రాహ్మణపల్లె మద్దూరి వెంకటరామిరెడ్డి, సారెడ్డి గంగాధర్ రెడ్డిలు లింగాల మండల వైకాపా నాయకుల పై మండిపడ్డారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా వారు మాట్లాడుతూ కేవలం పేరు కోసమే అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను అప్పటి ముఖ్యమంత్రి చేత ప్రారంభోత్సవం చేయించారన్నారు. పెండింగ్ ఉన్న నిర్మాణాలు ఎందుకు ప్రారంభించారు అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు గత ప్రభుత్వంలో కోట్లలో బిల్లులు పెండింగ్ లో పెట్టారు అన్నారు. కాంట్రాక్టర్లకు జగన్ మోహన్ రెడ్డి బిల్లులు ఇవ్వకపోవడం వల్లే కొన్ని నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయి గుర్తు చేశారు. మెడికల్ కాలేజ్ పూర్తి నిర్మాణం కాకపోయినా ప్రారంభించారన్నారు. 2017 సంవత్సరంలో గాలి వానలకు నష్టపోయిన పంటలకు టిడిపి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించిందన్నారు. పార్టీ తరపున రైతులను వైకాపా నాయకులు జగన్ మోహన్ రెడ్డిని కోరితే అయ్యే పని కూడా కాదన్నారు. ఇప్పుడు పార్టీ తరపున కోటీ ముప్పై లక్షలు చెల్లిస్తామటున్నారు. 2023 సంవత్సరంలో పవన్ కళ్యాణ్ ఒక్కో కౌలు రైతుకు లక్ష రూపాయలు చొప్పున సాయం చేశారన్నారు. అప్పటికి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే కూడా కాలేదు అన్నారు. ఒక ముఖ్యమంత్రిగా చేసిన జగన్ ఒక్కో హెక్టార్‌కు రూ.21 లక్షలు ఇస్తామని చెప్పడం హాస్యాస్పదన్నారు. గత 47 సంవత్సరాలుగా పులివెందుల ప్రజలు వైయస్ కుటుంబానికి అండగా ఉన్నారన్నారు. నష్టపోయిన రైతులకు కనీసం రూ.50 వేలు సాయం చేయలేరా అని ప్రశ్నించారు. కేవలం పులివెందులలో ఉనికి కోసం జగన్ రైతులకు పార్టీ తరపున పరిహారం ఇస్తున్నారన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని లింగాల మండల నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, ఇస్టానుసారం మాట్లాడితే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. మా నాయకుడు బీటెక్ రవి గురించి మాట్లాడే స్థాయి మీకు లేదు అని గుర్తు చేశారు.

# ప్రధాని అపద్ధాలు చెప్పారు

### రెండవ సారి శంఖు స్థాపన అవసరమా..?
### మళ్ళీ పెళ్లికి ఇంత ఆర్భాటం, అట్టహాసం అవసరమా... ?
### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** గత పది సంవత్సరాలలో అమరావతికి అన్ని రకాలుగా సంపూర్ణ మద్ధతిచ్చాం అని ప్రధాని మోడీ బహిరంగ సభలో చెప్పడం విడ్డూరం అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం కడప లో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని పలుకులు పచ్చి అబద్ధాలు అన్నారు. బొంకరా బొంకారా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నట్లుంది. పిల్లికి భిక్షం వేసినట్లు ఈ పది సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం అమరావతికి ఇచ్చింది కేవలం రు 2500 కోట్లు మాత్రమే. 2015 అక్టోబర్22న ,విజయదశమి నాడు పార్లమెంటు మట్టి, యమునా నది నీటిని తెచ్చి అట్టహాసంగా ప్రజా సమక్షం లో ప్రధాని రాజధాని అమరావతి కి శంఖు స్థాపన చేశారు.ఢిల్లీని మించిన రాజధానిని ఏర్పాటు చేస్తామన్నారు.10 ఏళ్ల తర్వాత చూస్తే ఉద్దండ రాయుని పాలెం వద్ద వేసిన శిలాఫలకం రాయి కూడా లేదు. చెయ్యాలి చెల్లి పెళ్లి మళ్ళీ మళ్ళీ అన్నట్లు ఒక సారి శంఖు స్థాపన చేసిన దానికి రెండవ సారి శంఖు స్థాపన అవసరమా? మళ్ళీ పెళ్లికి ఇంత ఆర్భాటం, అట్టహాసం అవసరమా? అతి సర్వత్రా వర్జయేత్ అన్నారు పెద్దలు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదా గురించి ,రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, కడప జిల్లా లో సెయిల్ ఆధ్వర్యం లో స్టీల్ ప్లాంట్ నిర్మాణం, దుగరాజ పట్నం ఓడ రేవు తదితర అంశాలను ప్రధాని ప్రస్తావించక పోవడం గర్హనీయం. విభజన చట్టం లో సెక్షన్ 94 లో పేర్కొన్న విధంగా రాజధాని అమరావతి కి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ ఇవ్వాలి అని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. అమరావతి సభకు వెళ్లి వస్తూ వెలుగు సీసీ నాగరాజు రోడ్డు ప్రమాదం లో మరణించడం విచారకరం.నాగరాజు కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.విలేకరుల సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు, సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, డిసిసి కార్యదర్శి ఏకాదశి రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు చిన్న కుల్లాయప్ప, ప్రముఖ సంఘ సేవకులు సలావుద్దీన్, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి సంగటి చిన్న సుబ్బారెడ్డి, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫిఖ్ ఖాన్, శ్యామలమ్మ ,యూసఫ్, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, వినయ్ పాల్గొన్నారు

# రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు

**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ :** రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా కడప జిల్లాలో రోడ్డు భద్రత పై కర్నూలు రేంజ్ డీఐజీ డా. కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ సూచనలతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులకు, యువతకు, ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు, ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుం డా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. పిల్లలపై చాలా గురుతర బాధ్యతలు ఉన్నాయని, వారి తల్లిదండ్రులు, అన్నదమ్ములతో సుఖసంతోషాలతో ఉండాలంటే వారి పెద్దలకు రోడ్డు భద్రతపై చెప్పాల్సిన అవసరం ఉందని అవగాహన కల్పించారు. విద్యార్థులు రోడ్ క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

**మైనర్లకు వాహనం ఇవ్వకూడదు...**

వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, లైసెన్స్ లను చోదకులు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని అన్నారు.



పౌరులందరూ రోడ్డు భద్రతా నియమాలకు కట్టుబడినప్పుడే ప్రమాదాలు అరికట్టవచ్చున్నారు. ఆటో, టాక్సీ డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, యూనిఫామ్ ధరించాలని, క్రమశిక్షణతో వాహనం నడపాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని తెలిపారు. పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపడం వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నా రు. డ్రైవింగ్ చేసేటప్పుడు మానసిక, శారీరక ఏకాగ్రత ఎంతో అవసర మన్నారు. ఇతర ఆలోచనలతో, అతి వేగంతో వాహనాలు నడపరాదని సూచించారు.

# పిడుగు పాటుకు దెబ్బ తిన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు, మరమ్మతులు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని అక్కిసిద్ధిపల్లె గ్రామంలో ఆర్డీఎస్ఎస్ 25 కేజీ ట్రాన్స్ఫార్మర్ పిడుగుల దాడికి కాలిపోవడంతో గ్రామ ప్రజలుగ్రామంలోచీకటితో ప్రజలువిద్యుత్ సమస్యతో బాధపడుతున్నారు నీళ్లు లేక ఇబ్బందికి గురి అవుతున్నారని ప్రజల ఫోన్ కాల్‌కు వెంటనే స్పందించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ వెంటనే కొత్త ట్రాన్స్ఫార్మర్ మరమత్తులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేయడం జరిగింది అలాగే ఆయన మాట్లాడుతూ నిన్న మొన్న వీచిన గాలికి విరిగిన స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి ప్రజలకు కరెంటు సమస్యలు లేకుండా వెంటనే పరిష్కరించామని తెలిపారు గ్రామ ప్రజలు మాట్లాడుతూ విద్యుత్ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని గ్రామ ప్రజలకోసం తీసుకున్న చర్యలు ఎంతో మేలు చేశాయని విద్యుత్తు శాఖ అధికారులు చేసిన. కృషిమరువ లేనిదని గ్రామస్తులు అభినందనల తెలిపారు.

## ఎమ్మెల్యే కృషితో పెన్నాకు నీరు విడుదల

**కమలాపురం, మేజర్‌న్యూస్:** ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి కృషితో కమలాపురం సమీపంలోని పెన్నా నదికి అధికారులు నీటిని విడుదల చేశారు. గత కొన్నాళ్లుగా ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుండటంతో భూగర్భజలాలు అడుగంటాయి. దీంతో నదీ పరివాహక మండలాలైన కమలాపురం, వల్లూరు మండలాల ప్రజలు తాగు నీటికి, రైతులు సాగు నీటి కొరతతో ఇబ్బందులు పడ్డారు. అది గమనించిన ఎమ్మెల్యే వారి కోరిక మేరకు సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తేవడంతో స్పందించిన ఆయన మైలవరం ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించడంతో ఈ సందర్భంగా రైతులు, ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి నుంచి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన
# గురు పూజ మహోత్సవములు ప్రారంభం

**7న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సజీవ సమాధి నిష్ట వహించిన పవిత్రమైన సుదినం**
**8న శ్రీ గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి బ్రహ్మరథోత్సవం**
**ఉత్సవ ఏర్పాట్లు సర్వం సిద్ధం**

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** భూత భవిష్యత్తు వర్తమాన కాల జ్ఞానాన్ని ముందే చెప్పిన శ్రీమద్విరాట్ పోతులూరీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురు పూజ మహోత్సవాలు నేటి నుంచి మే 4 ఆదివారం నుండి 9 తేదీ శుక్రవారం వరకు ఘనంగా జరగనున్నట్లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. నాలుగున ఆదివారం ఐదు గంటలకు సుప్రభాతం నామ సంకీర్తనం 8 గంటలకు అభిషేకం సహస్ర నామార్చన రాత్రికి శేష వాహనోత్సవం హరికథ కాలక్షేపం 5న సోమవారం వీరబ్రహ్మ సుప్రభాతం నామ సంకీర్తన అభిషేకం సహస్రనామార్చన ఉత్సవం హరికథా కాలక్షేపం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గజ వాహనోత్సవం పై ఊరేగింపు, 6న పలు సాంస్కృతి కార్యక్రమాలు అభిషేకాలు నామ నామ సంకీర్తనలు రాత్రి 10 గంటలకు నరనంది పై శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గోవింద మాంబ అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కలుగును. భక్తులకు పలు సంస్కృత కార్యక్రమాలు జరుగును. 7న మధ్యాహ్నం దీక్ష బంధనాలం కారోత్సవం సాయంత్రం ఉపన్యాసం, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సజీవ సమాధినిస్త వహించిన పవిత్ర సుదినం భక్తులు లక్షలాది మంది తరలి వస్తారు. అలాగే శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి దీక్ష మాల ధరించిన బ్రహ్మం స్వాములను మఠం ప్రాంగణంలో మఠాధిపతుల వారి గృహమునందు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి వంశస్థులు ఆధ్వర్యంలో దీక్ష విరముడి కార్యక్రమం జరుగును. 8న అశేష జనవాహిని మధ్య శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం మాడ వీధుల్లో శ్రీ గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు బ్రహ్మ రథోత్సవం పై ఊరేగింపు జరుగును. 9న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మహా



ప్రసాదం వినియోగంతో ఆరాధన గురుపూజ మహోత్సవాలు ముగుస్తాయి. కావున ఈ గురుపూజ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు విచ్చేసి ఉత్సవములలో పాల్గొని శ్రీ స్వాములవారి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నామన్నారు. వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శనం కు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. వేసవి దృష్టిలో పెట్టుకొని చలువ పందిర్లు, అన్నదాన కార్యక్రమం మజ్జిగ, నీళ్లు ఏర్పాటులు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. అన్ని రూట్ నా ఆర్టీసీ బస్సు సౌకర్యం కలదు అన్నారు.

# పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే - డాక్టర్ సుధా



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం ఎస్సీ కాలనీకి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త ఈరి క్రిష్ణయ్య అనారోగ్యం కారణంగా శనివారం మృతి చెందాడు వెంటనే సమాచారం అట్లూరు మండల వైసీపీ అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి ద్వారా తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సుధా మృతుని స్వగృహానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలతో నివాళులర్పించారు అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ పరంగా అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అట్లూరు వైసీపీ మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, సూరా రెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి, సింగన ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అశ్వవాహనంపై స్వామివార్ల దర్శనం

**ఉత్సవాంత తిరుమంజన సేవలు**



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** వార్షిక బ్రహ్మోత్సవాల్లో రోజుకు ఒక వాహన సేవలో స్వామివారి పుష్పగిరిలో భక్తులకు దర్శనము ఇస్తున్నారు, శనివారం రాత్రి శ్రీ కామాక్షి సమేత వైద్యనాథేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి అశ్వ వాహనాలపై ఆలయ మాడవీధుల్లో ఉత్సవం సాగింది ప్రతిరోజు లాగానే ఎంతో సందడిగా ఈ ఉత్సవాలను జరిపారు, ఈ రెండు ఆలయాల్లో గణపతి పూజ నిత్య హోమాలు బలి ప్రధానం రుద్రాభిషేకం విశ్వక్సేన ఆరాధన ప్రధాన యాగశాల పూజ సుప్రభాత సేవ ఉత్సవాంత తిరుమంజన సేవలు ఎంతో ఘనంగా నిర్వహించారు.

## ప్రచార ఆర్భాటం తప్ప, ఆచరణకు అమలు గాని ప్రధానమంత్రి పర్యటన

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్**

జమ్మలమడుగు మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఓపెనింగ్ కు రెండోసారి వచ్చిన మన దేశ ప్రధానమంత్రి ఒక్క రూపాయి కూడా ప్రకటించకపోవడం అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు బి మనోహర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే సత్యనారాయణలు ఒక సంయుక్త తెలిపారు.ముఖ్యంగా రాష్ట్రం విడిపోయిన అనంతరం విభజన చట్టంలో వున్న ఒక హామీని కూడా అమలు చేయకపోగా,కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ గురుంచి ప్రస్తావనే లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి ప్రచార ఆర్భాటం తప్ప, అమరావతి రాజధానికి ఒక్క రూపాయి కూడా ప్రకటించకపోవడం దారుణం అనే విమర్శించారు. పొగడ్తల కార్యక్రమం మాదిరి తప్ప, అభివృద్ధికి రూపం ఇచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలు ఓట్లేసి ఎంపీలను గెలిపించారు అనే విషయం అందరికీ తెలుసు ఆ ఎంపీల మద్దతు ద్వారా కేంద్రప్రభుత్వం నడుస్తుందని తెలిపారు. ఇలాంటి స్థితిలో ఆంధ్రప్రదేశ్‌కు ఆదుకోవాల్సింది పోగా, అదుకోలెదన్నారు.కనుక ఇప్పటికైనా ప్రచారాలు తగ్గిచ్చి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం,నిరుద్యోగ, కార్మిక కర్షక ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్రప్రభుత్వంతో పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు.జమ్మలమడుగు టౌన్ కార్యదర్శి జి ఏసుదాసు కమిటీ సభ్యులు వినయ్, విజయ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా సింగరయ్య స్వామి తిరుణాల మహోత్సవం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని బ్రాహ్మణపల్లె దగ్గర ఉన్న కొండ సింగరయ్య స్వామి తిరుణాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు పురాతన దేవాలయం కావున చుట్టుపక్కన ఉన్న గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వచ్చిన ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు బండ లాగుడు పోటీలు నిర్వహించాడు ఎలాంటి సంఘటనలు జరగకుండా కలసపాడు ఎస్ఐ తిమోతి బందోబస్తు తన సిబ్బందితో నిర్వహించారు ఆయనతోపాటు ఏఎస్ఐ నాగయ్య, హెడ్ కానిస్టేబుల్ విజయ్‌కుమార్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# బీమా రంగంలో 100శాతం విదేశీ పెట్టుబడి వద్దు

## మే 20సమ్మె జయప్రదం చేద్దాం

## ఎల్ఐసి ఉద్యోగుల సంఘం జోనల్ సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య



కడప సిటీ మేజర్ న్యూస్ బీమా రంగంలో విదేశీ కంపెనీలను అనుమతించవద్దని, ఎల్ఐసి ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మే 20న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని యూనియన్ జోనల్ సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య పిలుపు ఇచ్చారు. డివిజన్ అధ్యక్షులు అవధానం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కడప జిల్లా విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఐ ఆర్ డి ఏ సంస్థ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అనుకూలంగా పనిచేస్తోందని, ఎల్ఐసి ని బలహీన పరచే ప్రయత్నం చేస్తోందని అన్నారు. అందరికీ పెన్షన్, పెన్షన్ అప్డేషన్, స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్ తాము డిమాండ్ చేస్తున్నామని, కొన్ని అలవెన్సుల విషయంలో తమ పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారని ఆయన తప్పు పట్టారు. ఎల్ఐసిలో నూతన రిక్రూట్ మెంట్ తక్షణం చేపట్టాలని అన్నారు. సాధారణ బీమా సంస్థల్ని విలీనం చేయాలని అన్నారు. బీమా ప్రీమియం పై జీఎస్టీ తక్షణమే తొలగించాలని, ఈ విషయంలో జాప్యాన్ని ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. కార్మిక చట్టాల నిర్వీర్యం ఆపా లని, 80% పైన సభ్యత్వ మున్న ఏఐఐఈఏకి తక్షణం గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై మే 20 సమ్మె ను బ్యాంకు సిబ్బంది, ఇతర కార్మిక వర్గంతో కలిపి జయ ప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ విస్తృత సమావేశంలో యూని యన్ ప్రధాన కార్యదర్శి ఎ.రఘునాథ రెడ్డి, నాయకులు అక్బర్ భాష, వై కల్యాణ్, వారిజాతమ్మ, రాజు, అయ్యవారు రెడ్డి, రత్నకిషోర్, రాయచోటి, రాజంపేట, ప్రొద్దుటూరు, జమ్మల మడుగు, కడప నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**సమ్మె పోస్టర్ విడుదల:** సమావేశం సందర్భంగా నాయకులు డిమాండ్లతో కూడిన మే 20 అఖిల భారత సమ్మె పోస్టర్ విడుదల చేశారు.

**పహల్గాం మృతులకు నివాళి :** పహల్గాం ఉగ్ర దాడి మృతులకు సంతాపంగా సమావేశానికి ముందు సంఘం ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# మాజీ వార్డ్ మెంబర్ గుండె పోటుతో మృతి



వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లి పట్టణ పరిధిలోని గాజుల పేటకు చెందిన మాజీ వార్డ్ మెంబర్ వైఎస్ఆర్సిపి కార్యకర్త పోలేపల్లి బుజ్జి గుండెపోటుతో మృతి చెందా డు. శనివారం తెల్లవారుజామున ఉన్నపలంగా చాతిలో నొప్పి రావడంతో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. మంచి వైఎస్ఆర్సిపి కార్యకర్త బుజ్జి కోల్పోవడంతో పలువురు వైఎస్ఆర్సిపి నేతలు దిగ్భ్రాంతం వ్యక్తం చేశారు. జడ్పిటిసి ఎం రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ కుటుంబానికి ఎల్లప్పుడూ వైఎస్ఆర్సిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్ ఎల్ వి ప్రసాద్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొత్తూరు రెడ్డయ్య, వార్డు మెంబర్లు పోలేపల్లి గణేష్, ముత్యాల ఆంజనేయులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి రాజరాజేశ్వరిదేవి సమేత అగస్త్యేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: అగస్త్యేశ్వరాలయంలో నేటి నుండి రాజరాజేశ్వరిదేవి సమేత అగస్త్యేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నామని ఆలయ కమిటీ ఛైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి అన్నారు. శనివారం ఆలయంలో ఆయన పాలక మండలి సభ్యులతో కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి ప్రారంభమవుతాయని, తొలిరోజు అంకురార్పణ, సోమవారం సాయంత్రం శివపార్వతుల కళ్యాణం, 6వ తేదీ సింహ వాహనం, 7వ తేదీ శేష వాహనం, 8న రావణ బ్రహ్మ వాహనం, 9న హంస వాహనం, 10న నంది, గరుడ వాహనం, 11 న గజ వాహనం, 12వ తేదీన రథోత్సవం, 13న వసంతోత్సవం, ధ్వజారోహణం, అశ్వ వాహనం, అన్నప్రసాద వితరణ, 14న పవళింపు సేవ, 15న శాంత్యుత్సవం, నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మల్లికార్జున శెట్టి, ఎక్స్ అఫీషియో మెంబర్ మహేశ్వరశర్మ, సభ్యులు వెంకట్రామయ్య పాల్గొన్నారు.

# డీఎస్సీ ఉచిత శిక్షణకు విశేష స్పందన

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ యుటిఎఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత డీఎస్సీ కోచింగ్ పట్ల అభ్యర్థులు విశేష స్పందన కనపరుస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్ పాలెం మహేష్ బాబు తెలిపారు. ఉచిత డీఎస్సీ కోచింగ్ ఎనిమిది రోజులుగా విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. విషయ నిపుణుల చేత బోధన రోజు స్లిప్ టెస్ట్లో నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. కడప జిల్లాలోని అభ్యర్థులే కాక చిత్తూరు కర్నూలు ప్రకాశం అనంతపురం తదితర జిల్లాల నుండి కూడా శిక్షణ కొరకు వస్తున్నారని వారు తెలిపారు. ఉచిత శిక్షణలో కడప జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ సైతం సైకా లజీ బోధించడం జరుగు తున్నదని, రాష్ట్రంలోని ప్రముఖ కోచింగ్ సెంటర్లలో బోధించే అధ్యాపకుల కన్నా అద్భుతంగా ఇక్కడ బోధన జరుగుతున్న దని వారు తెలిపారు. కష్టమైన సబ్జెక్టును ఇష్టమైన రీతిలో నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం నిరంతరం బోధిస్తు న్నారు. సోమ, మంగళవారం ఇంగ్లీష్ మెథడాలజీ బోధిస్తారని అర్హులైన, ఆసక్తి కలిగిన ఎస్జిటి, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్విని యో గం చేసుకోవాలని కోరారు. రోజు ఉదయం 8.30 గంటల నుండి సాయంత్రం 6.30 గంటల వరకు కోచింగ్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# పారిశుధ్య సమస్య పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్

## డిపిఓ రాజ్యలక్ష్మి



వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లె మేజర్ గ్రామ పంచాయతీలో గత రెండు నెలలుగా ఈఓ లేకపోవడంతో పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థలు అస్తవ్యస్తంగా తయారైందని పిర్యాదులు అందాయని అందుకోసం పారిశుధ్యంపై వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి రాజ్య లక్ష్మి పేర్కొన్నారు. శనివారం వేంపల్లె గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులపై డిపిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెన్నూరు, ఖాజీపేట, నందిమండలం తదితర పంచాయతీల నుండి 30 మంది పారిశుధ్య సిబ్బందిని తీసుకొని వచ్చి పారిశుధ్యంకు చెందిన చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కడప మైయిన్ రోడ్డులోని బాలుర ప్రభుత్వ పాఠశాల, నాలుగు రోడ్ల కూడలి, హనుమాన్ జంక్షన్ ప్రాంతాల్లో పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. వారం లోపు గ్రామంలో ఎక్కడ కూడ చెత్త, చెదారం లేకుండా చూస్తామని చెప్పారు. ప్రజలు కూడ పారిశుధ్యంపై అవగాహన కల్గి ఉండి ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై చెత్తను వేయరాదని చెప్పారు. వేంపల్లెలో నీటి సమస్య లేకుండా కూడ చేస్తామని హామీ ఇచ్చారు. ఈమె వెంట సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో ప్రతిభ చూపిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగదు అందజేత




బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం బద్వేలు రీజియన్ ఆధ్వర్యంలో 2025 మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అట్లూరు బద్వేలు గోపవరం మండలాలలోని 20 ప్రభుత్వ పాఠశాలలో ప్రతి పాఠశాలలో ప్రథమ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది నగదు బహుమతిగా రూ.1116, మెమెంటో ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కడప జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ శంషుద్దీన్ హాజరై విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి, జాతీయ భావం, గురువుల పట్ల భక్తి, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండా లని తెలియజేశారు. కడప ఉప విద్యాశాఖ అధికారి జి. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి సమాజానికి మంచి పేరు తీసుకు రావాలని, అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎం. అంకయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం బద్వేల్ రీజియన్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థు ల శ్రేయస్సు కోసం విద్యార్థుల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ పనిచేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం కడప జిల్లా అధ్యక్షులు జీవీ సుబ్బారెడ్డి,ఆపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజనేయ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట్రా మిరెడ్డి, జిల్లా అధ్యక్షులు యస్.చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి డి.కొండా౨ెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్ రాజు, చెన్నకేశవ రెడ్డి, సి. చెన్నక్రిష్ణ, ఆపస్ అట్లూరు మండల అధ్యక్షులు రామాంజనేయ రెడ్డి, బద్వేలు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణంరాజు, శ్రీనివాసులు, సుబ్బరామిరెడ్డి,గురయ్య, గోపవరం మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, మోహన్ రెడ్డి, నాగసుబ్బయ్య, సుబ్బా౨ెడ్డి, బి కోడూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుమలరెడ్డి, కె.వి.రమణ, నందగోపాల్ రెడ్డి పాల్గొన్నారు బద్వేలు మండల విద్యాశాఖ అధికారులు చెన్నయ్య, శ్రీమతి ప్రమీల, అట్లూరు మండల విద్యాశాఖ అధికారి విలియం రాజు, బి.కోడూరు మండల విద్యాశాఖ అధికారి సునీల్ కుమార్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత చదువులు

## ఒకటవ తరగతికి అడ్మిషన్లు



ముద్దనూరు మేజర్ న్యూస్: విద్యా హక్కు చట్టం 2009 సెక్షన్ 12(1) ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో ఉచిత అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ముద్దనూరు మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశం కోసం జూన్2, 2019 నుండి మే 31, 2020 మధ్య జన్మించి ఐదు సంవత్సరాల వయసు నిండి ఉండాలని, ప్రవేశాలకు అనాధ పిల్లలు, హెచ్ఐవి బాధితులు దివ్యాంగులు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు మరియు బలహీన వర్గాలకు చెందిన బీసీ, మైనారిటీ, ఓసి, అర్హులని తెలిపారు .గ్రామీణ ప్రాంత కుటుంబాలకు సంవత్సర ఆదాయం రూ. 12 లక్షలు పట్టణ ప్రాంత కుటుంబాలకు సంవత్సర ఆదాయం రూ. లక్షా 44వేలు మించకుండా ఉండే కుటుంబాల పిల్లలు అర్హులు అని, అర్హత గల విద్యార్థులు %www.cse. ap. gov.in% అనే వెబ్సైట్ ద్వారా ఈనెల 15వ తేదీ లోపల ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి యం. నాగేశ్వర నాయక్ తెలియజేశారు. దీనికి విద్యార్థి ఆధార్కార్డు, తల్లి తండ్రి ఆధార్ కార్డు, విద్యార్థి వయస్సు ధ్రువీకరణ పత్రములు అవసరమని తెలిపారు.

# గోను సంచులకు అంటుకున్న అగ్నిమంటలు

## తప్పిన పెను ప్రమాదం





వేంపల్లె, మేజర్ న్యూస్:

స్థానిక పులివెందుల రోడ్డులోని కందుల కాంప్లెక్స్ వెనుక ఉన్న రేకుల షేడులో గొను సంచులకు అగ్ని మంటలు రాసుకున్నాయి. దీంతో రేకుల షెడ్ పక్కన ఉన్న మరో రేకుల షెడ్లో ఆక్సిజన్ కు చెందిన సిలిండర్లు ఉండడంతో మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో అ ప్రాంతంలో ఉన్న ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కందుల కాంప్లెక్స్ వెనుక కూరగాయలకు చెందిన వ్యాపారులు షెడ్లు వెసుకొని వాటిలో పాత గోను సంచులు, టమోటా ట్రేలను పెట్టుకోవడం జరిగింది. శనివారం గొను సంచులు ఉన్న రేకుల షెడ్డులో మంటలు వస్తున్న విషయాన్ని స్థానికులు గమనించి ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు. దీంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను ఆర్పడం జరిగింది. మంటలను అదుపు చేయడం వలన పక్కనే ఉన్న మరో రేకుల షెడ్లులో రోగులకు, ఆస్పత్రులకు సప్లయ్ చేసే ఆక్సిజన్ కు చెందిన సిలిండర్లుకు మంటలు అంటుకొనే లోపలే మంటలను అదుపు చేయడంతో పాటు సిలిండర్లుపై నీటిని చల్లడం జరిగింది. ఎండలు తీవ్రంగా ఉండడంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు స్థానికులు, ఫైర్ సిబ్బంది చాలా కష్టపడ్డారు. మంటల్లో మోటర్ బైకు కూడ కాలి పోయింది. ఎగిసి పడుతున్న మంటలు చూడడం వలన పెద్ద ప్రమాదం తప్పిందని లేక పోతే ఆక్సిజన్ సిలిండర్లు మంటలకు పేలి ఉంటే ప్రజలు మృత్యువాత పడే అవకాశం ఉండేదని స్థానికులు చర్చించుకోవడం జరిగింది. అగ్ని మంటలు ఆర్పి కార్యక్రమంలో ఫైర్ అఫీసర్ శివరామిరెడ్డి, ఫైర్ సిబ్బంది ఎస్ ఎండి సాలర్, మహమ్మద్ రఫీ, సురేంద్ర రెడ్డి, నాగేశ్వరరెడ్డిలు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే మోడల్ ఎంసెట్ ఎగ్జామ్‌ను జయప్రదం చేయండి

## జేవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలో మే 6, 7 తేదీలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే మోడల్ ఎంసెట్ ఎగ్జామ్ జయప్రదం చేయాలని, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ పిలుపునిచ్చారు. శనివారం ఈ విషయమై ఆయన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాహుల్ తో కలిసి ఎంసెట్ విద్యార్థుల చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేవివి రాష్ట్ర కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆన్లైన్ మోడల్ ఎంసెట్ ఎగ్జామ్ ను నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్రంలో ఉన్న ప్రముఖ విద్యావేత్తలు చేతుల మీదుగా మోడల్ టెస్టు పేపర్ తయారు చేయించడం జరిగిందని వివరించారు. కడప జిల్లాలో ప్రతి సంవత్సరం ఎగ్జామ్ ను నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలోని మే 6,7 తేదిలలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల అటానమస్ డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రంగా నిర్వహించడం జరుగుతుందని, కాబట్టి ఎంసెట్ కోచింగ్ చదివే విద్యార్థులు ఈ మోడల్ టెస్టు పాల్గొని జయప్రదం చేయాలన్నారు మోడల్ ఎంసెట్ ఎగ్జామ్ సమాచారం కొరకు 8297762173 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్, కమిటీ సభ్యుడు అభినయ్, ఎంసెట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడేళ్లుగా అన్నదానం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: 3 సంవత్సరాల పాటు ప్రతి శనివారం, పౌర్ణమి రోజు నిరంతరాయంగా అన్నదానం కొనసాగించడం ప్రశంస నీయమని వక్తలు టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ను కొనియాడారు. టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదానం శనివారం తో 4వ వార్షికోత్సవం లో అడుగిడిన సందర్భంగా ఆయనతో పాటు పలువురు పట్టణ ప్రముఖులు చల్లా రాజగోపాల్ యాదవ్‌ను అభినందించారు. చల్లా మిత్రులు ఆయనతో పాటు అతిథులను గజమాలతో సత్కరించారు. ఈ సంద ర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ వద్ద అన్న దానం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ ప్రతి శనివారం పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండు, మైదుకూరు రోడ్డు లోని అన్వర్ థియేటర్ వద్ద, పౌర్ణమి సందర్భంగా టూ టౌన్ పోలీసు స్టేషను సమీపంలోని చిన్నమ్మ పెద్దమ్మ దేవస్థానం వద్ద అన్నదాన కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టిడిపి నాయకులు, ఎమ్మెల్యే సోదరుడు ఆనంద భార్గవ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ మున్సిపల్ ఇంచార్జ్ ఛైర్మన్లు వి.ఎస్. ముక్తియార్, ఇ.వి. సుధాకర్ రెడ్డి, టిడిపి కౌన్సిలర్ మహమూద్ గౌస్, నాయకులు బాబు, పెంచలయ్య, జాతీయ బిసి సంఘం రాష్ట్ర అదనపు కార్యదర్శి వెంకట కృష్ణయ్య యాదవ్, చల్లా రవి శంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, బంగి శివప్రసాద్, టైలర్ ప్రసాద్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, నల్లం రవిశంకర్, డ్రైవర్ బాషా, సోమాపురం చక్రవర్తి, జయచంద్ర యాదవ్, సుబ్బరాయుడు, హరీష్, రవి పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



లింగాల మేజర్ న్యూస్ :- లింగాల మండలంలోని స్థానిక లింగాల గ్రామంలో శనివారం శ్రీ రామాలయంలో మూడవ వార్షికోత్సవ వేడు కలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీ సీతారాముల కళ్యాణం రామాలయంలో వేద పండితుల తో కన్నుల విందుగా వందలాది భక్తుల మధ్య జరిపించారు. శ్రీ సీతారాముల లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలకు అభిషేకం, అర్చనలు, నిర్వహించా మన్నారు. అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆ గ్రామంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఒక పండగ వాతావరణంలా నెలకొంది. శ్రీ సీతారాముల స్వామివారిని గ్రామోత్సవం నిర్వహించారు. భజన భక్తాదులతో భజన చేసుకుంటూ కాయ కర్పూరలతో టెంకాయలు కొట్టుకుంటూ ఆ గ్రామం అంతా ఒక సందడిలో నెలకొంది. ఇలా ప్రతి సంవత్సరం చేయడం వల్ల ఆ గ్రామంలో వర్షాలు బాగా కురుస్తాయని, పంటలు బాగా పండుతాయి అని, గ్రామస్తుల నమ్మకం. కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం చేస్తుంటామని ఆ గ్రామ పెద్దలు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మరియు ప్రజలు, మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# 10 ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

## - ఎంఈఓ స్టాలిన్ ఐజాక్



వేంపల్లె, మేజర్ న్యూస్: జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ , జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ జెడ్పిహెచ్ ఎస్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను మే8వ తేదీ నుండి నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ స్టాలిన్ఐజాక్ పేర్కొన్నారు. మాట్లాడుతూ మార్చి నెలలో జరిగిన 10 తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని వైఎస్ఆర్ కడప జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కావున పైనా తెలిపిన మూడు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు హాజరై విద్యార్థుల ఫెయిల్ అయిన సబ్జెక్టులను బోధించి రాబోవు పరీక్షల కోసం సన్నద్ధం చేస్తారన్నారు ఈ విద్యార్థుల కోసం పాఠశాలలో మంచినీటి సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. కావున మండలంలోని ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఈ మూడు పాఠశాలలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు

# ముఖ్య మంత్రి పై విమర్శలు అర్ధరహితం



వేంపల్లె, మేజర్ న్యూస్: ముఖ్య మంత్రి చంద్రబాబు హయాంలో దేవాలయాలలో అవినీతి పెరిగిపోయిందని మాజీ సలహాదారుడు జ్వాలా పురం శ్రీకాంత్ మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ ప్రసాదరావు ప్రచారకమిటీ అధ్యక్షులు సూగురు రఘునాథ్ రావు లు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండిచ్చారు. సింహాచలం ఘటన బాధాకరం అయినా అందుకు కారణం గత ప్రభుత్వ హయామ్ లో నిర్మించిన గోడ కారణమని అన్నారు. సంఘటన జరిగిన వెంటనే ముఖ్య మంత్రి స్పందించి న తీరు ప్రశంస నీయమని అన్నారు. వర్షాలు ప్రకృతి వైపరీత్యా లకు ఎవరిని ని %శీ%దించ లేమని అయినా ముఖ్య మంత్రి ప్రకటించిన పరిహారం అభినంద నీయమని అన్నారు. హిందూ మతం పైన దేవుళ్ళ విషయంలో వైసీపీ నాయకులు చంద్రబాబు ను విమర్శించడం అర్ధ రహితం అన్నారు. తిరుమలలో కల్తీ నెయ్యి స్వామి ప్రసాదాలకు వాడితే ఖండించలేని వారు సనాతన ధర్మం గురించి మాట్లాడం జుగుప్సాకరమని అన్నారు. పవన్ కళ్యాణ్‌ను గాని కూటమి నేతలను గాని విమర్శించే నైతిక హక్కు శ్రీకాంత్‌కు లేదని వారు విమర్శించ్చారు. ఆలయాల నిర్వహణలో కఠిన వైఖరి అవలంభించడం తో గత ప్రభుత్వ నాయకుల పప్పులు వుండకక పోవడం తో దిక్కు తోచక చవక బారు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.

# లలిత కళాభిరామ పించం చేస్తున్న సేవలు మరువలేనివి



కలసపాడు మేజర్ న్యూస్... జీవితంలో ప్రతి మనిషి ఏదో ఒకటి సాధించాలి అనే సంకల్పంతో జీవిస్తూ ఉంటారు. అలా జీవించే వారిలో లలిత కళాభిరామ పించం వ్యవస్థాప కులైన గొల్లపల్లి జయన్న వారి సతీమణి, మరియు కుటుంబ సభ్యులు, ట్రస్ట్ లో ఉన్న సభ్యులం దరూ కలసి చేస్తున్న సేవలను, ఒకసారి స్మరణకు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ లలిత కళాభిరామ పించం సేవలు, వారి ఆశయాలు, సంఘ సమాజ శ్రేయస్సుకు ఎంతో ఉపయోగ పడేవిగా ఉండాలని వారి ఆకాంక్ష. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజల జీవన విధానాన్ని దృష్టిలో ఉంచుకొని, రాయలసీమ, తెలంగాణ ప్రాంతంలో, ఆ ప్రాంత జీవన సరళి పై జానపద, డప్పు,( తప్పెట) కోలాటం, ఇలా వివిధ రకాల కలల తో ప్రజలను ఆనందింప చేస్తూ, కళాకారులకు కూడా అనేక ఖర్చుతో ఐ.డి .కార్డులు, మెమెంటోలు, రవీంద్రభారతిలో శాలవ సత్కారాలు, ఇలా ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ప్రజల ప్రేమానురాగాలను పొందుతూ, అడుగంటి పోతున్న కళను, కళాకారులను, అభినందిస్తూ, ప్రోత్సహిస్తూ, అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ, కళాకారుల గుండెల్లో చిరస్మరణీయంగా ఈ సంస్థ నిలిచిపోయింది. 2025- 26 సంవత్సరం లో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో వేసవికాలంలో, (తప్పెట) డప్పు కళాకారులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిలో ఉన్న శాస్త్రీయ జ్ఞానాన్ని వెలికి తీయాలని దృఢ సంకల్పంతో, వేసవికాల శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయాలని ఉద్దేశం ఉందని వారన్నారు. వీరు చేస్తున్న సేవలను గుర్తించి విజయవాడలో జరిగిన అంతర్జాతీయ స్థాయిలో వీరికి ఘన సన్మానం చేశారు.

# కడప ఉక్కుకు నిధులు ఎక్కడ, పనులు ఎక్కడ

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్



జమ్మలమడుగు మేజర్ న్యూస్: ఆంధ్ర రాష్ట్రానికి వచ్చినటువంటి ప్రధాని నరేంద్ర మోడీ కడప ఉక్కుకు నిధులు కేటాయింపు పనులు ప్రారంభంపై స్పష్టత ఇవ్వక పోవడం మరో మారు కడప ఉక్కు కు మొండి చెయ్యి చూపించడమే అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఈనెల 2వ తేదీ శుక్రవారం రాష్ట్ర రాజధాని అమరావతిలో, రెండవసారి రాజధాని నిర్మాణం కోసం, శంకుస్థాపన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో మారు శంకుస్థాపనలు చేస్తూ రాష్ట్ర ప్రజలకు అబద్ధాలు, బూటకపు మాటలు చెప్పారని తీవ్రంగా విమర్శించారు. గత 10 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం నుండి నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం నిధులు ఇతోదికంగా ఇచ్చామని బహిరంగ సభలో దేశ ప్రధాని అబద్ధాలు చెప్పారని, నిజానికి కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజలు కట్టిన టాక్స్ లలో 50% పైగా రాష్ట్ర వాటాగా రావాల్సిన నిధులు కూడా సక్రమంగా ఇవ్వలేదని, అవాస్తవాలు ప్రజలకు చెప్పారని, చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ లు ఖండించలేదని వారు ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ కడప జిల్లాకు ఉక్కు పరిశ్రమ, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి ప్రస్తావన చేశారని, కానీ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పనులు ఎప్పుడు చేపడతారో, నిధులు ఎంత కేటాయిస్తారో చెప్ప లేదన్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ ు వచ్చిన స్కిల్ డెవల ప్మెంట్ సెంటర్ ను 300కోట్ల రూపాయలు నిధులు,ఆర్ జి బ్యాంకును విజయవాడకు తరలించుకొని పోయారని, రాయలసీమ అభివృద్ధిని అంతా రాజధానికి తరలిస్తున్నారని, పూర్తిగా మాయ మాటలు మాట్లాడారని వారు ఎద్దేవ చేశారు. 5వేల ఎకరాలలో రాజధాని నిర్మాణానికి సరిపోతుందని, రాజధాని నిర్మాణ నిపుణులు ఒకపక్క తెలియజేస్తూ ఉంటే, 34వేల ఎకరాలు సేకరిం చినారని, ఇది ఎవరి ప్రయోజనాల కోసం? అనేది అనుమానంగా ఉందని రైతులు చేసిన త్యాగాలు,వారిచ్చిన భూములు, కార్పొరేట్ సంస్థలకు, బడా పారిశ్రామికవేత్తలకు, అధికార పార్టీ మంత్రులకు, ప్రభుత్వ అనుకూల వ్యాపార వేత్తలకు, కారు చౌకగా కట్టపెట్టేందుకే ఇంత పెద్ద ఎత్తున భూసేక రణ చేశారని వారు ఆరోపించారు. గతంలో ఇదే సీఎం, ఇదే ప్రధానిని పిలిపించి శంకు స్థాపన అట్టహాసంగా రాజధాని పైరాస్ ప్రారంభించిన ఆర్థిక సహాయ ఊసేఎత్తలేదని గుర్తు చేశారు. నాడు పిడికెడు మట్టి, చెముడు నీళ్ల తప్ప ప్రధాని రాష్ట్రానికి ఏమీ నిధులు విదిలించలేదని, ఈ విషయాలు బాబు మరిచారా! అని వారు ప్రశ్నించారు. మోడీ నాయకత్వంలోని బిజెపి, ఎన్డీఏ ప్రభుత్వాలు మరోసారి , అబద్ధాలతో, ఆంధ్రులను మోసం చేశారని వారు అన్నారు. అప్పులు తెచ్చి రాజధాని నిర్మిస్తే వడ్డీతో సహా ప్రజలపై భారాలు పడతాయని ఇప్పటికే ప్రజలపై మోయలేని టాక్స్లు, పన్నులు,కరెంటు బిల్లులు, సేవ బిల్లులు,రకరకాల పేరిట మోపెడు భారం ప్రజలపై మోయలేదంటగా వేశారని, "మూలిగే నక్కపై తాటికాయ పడిన" చందంగా పాలకులు ప్రజలను రక్షించాల్సింది పోయి, భక్షిస్తున్నారన్నారు అని విమర్శించారు. ప్రజల కొనుగోలు శక్తి రోజురోజుకు దిగజారి పోతుందని, పౌష్టికాహార లోపాలు పెరుగుతున్నాయని వారన్నారు. అనేక రూపాలలో వివిధ రకాల పన్నుల పేరిట ప్రజల ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఇది కాకుం డా భవిష్యత్తులో రాజధాని నిర్మాణ అప్పుల వడ్డీల ఖర్చులు ప్రజలపై వేసి వసూలు చేయనున్నారని మోడీ చర్యలను తీవ్రంగా ఖండించారు.

# అనారోగ్యంతో వృద్ధురాలు మృతి



ఖాజీపేట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఖాజీపేట లోనీ పుల్లూరు పంచాయతీ పరిధిలోని పుల్లూరు మాలవాడకు చెందిన ఈరశెట్టి.అచ్చమ్మ 62 సంవత్సరాల వయస్సు గల మహిళ ఇటీవల గత కొద్ది రోజులుగా వడదెబ్బ కారణంగా ఆనారోగ్యానికి గురైంది తన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆదివారం రోజున మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు అనంతరం చికిత్స పొందుతూ వైద్యం వికటించి అచ్చమ్మ శుక్రవారం కడప రిమ్స్ ఆస్పత్రిలో తుది శ్వాస విడిచింది ఈరశెట్టి.అచ్చమ్మ మరణ వార్త తెలియడంతో పుల్లూరు పంచాయతీ పరిధిలోని రహమత్ ఖాన్ పల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కేసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ నంద్యాల సుబ్బయ్య యాదవ్ శనివారం రోజున మృతురాలు ఈరశెట్టి.అచ్చమ్మ స్వగ్రామమైన పుల్లూరులోని తన స్వగృహానికి చేరుకుని పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం మృతురాలు కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం ఆయన అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పుల్లూరు పంచాయతీ వార్డు మెంబర్ జొన్నవరం శివారెడ్డి పలువురు టిడిపి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 80 సంవత్సరాల దేవర కార్యక్రమం





సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురంలో శనివారం ఉదయం 80 సంవత్సరాల తర్వాత ఘనంగా దేవర ఉత్సవాలను ఘనంగా దేవర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. దున్నపోతును పెద్దమ్మ తల్లి దగ్గర బలిచ్చేందుకు ప్రధాన రహదాలలో బ్యాండ్ వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తరలించారు. దున్నపోతును ఊరేగింపుగా తెస్తూ ఉంటే గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీఎత్తున అన్నదాన కార్యక్రమం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ఆంగ్లభాషపై పట్టు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు

## సమ్మర్ క్యాంప్‌నుసద్వినియోగం చేసుకోండి




పోరుమామిళ్ల మేజర్ న్యూస్. విద్యార్థులు ఆంగ్లభాష పై పట్టు సాధిస్తే భవిష్యత్తు ఉంటుందని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు గంగయ్య అన్నారు. పోరుమామిళ్ల గ్రంథాలయంలో లైబ్రేరియన్ అఫ్రిది, జె.వి.వి. నాయకులు దాదా పీర్ ల పర్యవేక్షణలో జరుగు తున్న సమ్మర్ క్యాంపులో గంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ఆంగ్లభాషపై శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధిస్తే మిగతా పాఠ్యాంశాలలోనూ చురుకుగా ఉంటారన్నారు. గ్రంథాలయంలో వారం రోజులపాటు విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, గుడ్ హ్యాండ్ రైటింగ్ లపై శిక్షణ ఇస్తానన్నారు. జెవివి నాయకులు దాదా పీర్ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో సమయం వృధా చేసుకోకుండా గ్రంథాలయంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపుకు ప్రతిరోజు హాజరై రిసోర్స్ పర్సన్ లు చెప్పే విషయాలను శ్రద్ధగా విని విజ్ఞానవంతులు కావాలన్నారు. పద్యాలు, గేయాలు, కథలు, డ్రాయింగ్ తదితర అంశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ మార్కా రెడ్డి, ఉపాధ్యాయులు పీర్ బాష, మస్తాన్ వల్లి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారి మఠం సబ్ ఇన్‌స్పెక్టర్‌గా భాధ్యతలు చేపట్టిన శివ ప్రసాద్



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారిమఠం పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా శనివారం శివ ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. జిల్లాలో ఎస్సైలు బదిలీలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న చంద్రశేఖర్ చక్రాయపేట కు బదిలీ అయ్యారు ఒంటిమిట్ట మండలం విధులు నిర్వహిస్తున్న శివప్రసాద్ బ్రహ్మంగారిమఠం ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. బాధ్యత లు చేపట్టిన అనంతరం. నేడు జరగబోయే ఆరాధన గురు పూజ మహోత్సవాలను డిఎస్పి, సీఐ ఆదేశాల మేరకు పరిశీలించారు. స్థానిక పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన వైశాఖమాస నరసింహస్వామి పూజా కార్యక్రమం

## స్వామి వారి మండల దీక్ష ప్రారంభం





బద్వేల్ మేజర్ న్యూస్..బద్వేల్ నియోజవర్గం గోపవరం మండలం వల్లెర వారిపల్లె గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైశాఖమాసం ప్రారంభంతో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,పలు రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు, తదుపరి శ్రీ శ్రీ పెంచలయ్య స్వామివారి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి మండల దీక్ష పూజ కార్యక్రమం ప్రారంభించారు. తదుపరి ఆలయ పండితులు మాట్లాడుతూ 10వ తేదీ శనివారం శని త్రయోదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేకత తైలాభిషేకం, నిజరూప దర్శనం కలదు, స్వామి వారి తైలాభిషేకము నిజరూప దర్శనంలో పాల్గొనడం వలన భక్తులకు పూర్వజన్మ పాప కర్మలు, ఏలినాటి శని, రాహుకేతు, గ్రహాంతర దోషాలు, తొలగి పోతాయని, ముఖ్యంగా వైశాఖమాసం నరసింహ స్వామివారికి ప్రీతికర మాసం అని కావున ప్రతి ఒక్కరు సకుటుంబ సమేతంగా స్వామివారి పూజా కార్యక్రమం పాల్గొని స్వామివారి సంపూర్ణ ఆశీర్వచనం పొందగలరు, స్వామివారి అభిషేకంలో పాల్గొనదల్చిన భక్తులు వేకువ జామున స్వామివారి ఆలయం వద్దకు చేరుకొనవలెను అని తెలియజేశారు,తదుపరి 11/05/2025 నుండి 13/05/2025 వరకు స్వామివారి బ్రహ్మోత్స కార్యక్రమంలు కలవు మొదటి రోజు స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు మరియు గణపతి, హోమం, ధ్వజారోహణ పూజ కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం, రెండోవ రోజు స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం,అన్నదాన కార్యక్రమం చాందిని బండ్లు, స్వామివారి గ్రామోత్సవం, మూడవరోజు స్వామి అమ్మ వారికి ప్రత్యేక అభిషేకాలు పూలంగి సేవ, అన్నదాన కార్యక్రమం బండలాగు పోటీలు కలవు, అని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది, అన్నదాన కైంకర్యముకు సహకరించిన వారు బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్‌కి చెందిన కానిస్టేబుల్ శ్రీనివాసులు ధర్మపత్ని ఆదిలక్ష్మి గార్లు, కడప నగర డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికుల అవగాహన వారోత్సవాలు




కడప లీగల్ - మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ చైర్మన్ డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు అవగాహన కార్యక్రమాలు వారోత్సవాలను ఈ నెల 1నుండి 7 వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. మూడవ రోజు అయిన శనివారం కడప నగరం అప్సర సర్కిల్ నందు అసంఘటిత కార్మికులకు / వ్యవసాయ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, గృహ కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చట్టపరమైన సహాయం, ఆస్తి వివాదాలు, బాల కార్మికులు, ఉద్యోగి-యజమాని సమస్యలు, అసంఘటిత కార్మికులు ఈ-శ్రమ కార్డుల పట్ల అవగాహన పెంచుకోవాలి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, అసంఘటిత కార్మికుల యొక్క సమస్యలను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం, ఉచిత న్యాయ సహాయము, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలపై అవగాహన కలిగించారు. కనీస వేతనాల చట్టం పని వేళలు మొదలగు వాటిని వివరించారు, ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ మరియు ఇతర నిబంధన చట్టం గురించి వివరించారు, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు, న్యాయ సేవాధికార సంస్థ విధి విధానాలు తెలియజేశారు, పార లీగల్ వాలంటరీ లు, ప్యానల్ న్యాయవాదుల , లీగల్ ఎయిడ్ క్లినిక్స్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం యొక్క విధి విధానాలు తెలియజేశారు. లోక్ అదాలత్, లోకాయుక్త, ఉపయోగాలు తెలియజేశారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారులు శ్రీనివాసులు మరియు శైలజ, పారా లీగల్ వాలంటరీలు ఈశ్వరయ్య సురేష్ సహాయం అసంఘటిత కార్మికులు పాల్గొన్నారు.

# మనేరాంపల్లెలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

## నేడు గంగాభవానికి భక్తులు బోనాలు



దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మనేరాంపల్లె గ్రామంలో గత రెండు రోజులపాటు గంగ జాతర మహోరీత్సవాలు నిర్వహిస్తు న్నారు. రెండవ రోజు3వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు జాంబ వంతుని జల్లి స్నానము. ఆకు పూజ మరియు మధ్యాహ్నం రెండు గంటలకు గంగాభవాని అమ్మవారికి పానక పందారం నిర్వహించారు. శనివారం3 తేదీ వృషభ రాజముల కు బండలాగుడు పోటీలు నిర్వహించారు. బండలాగుడు పోటీలలో తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం రాయవరం గ్రామానికి చెందిన అక్షరారెడ్డి విజేతగా గెలుపొందిన ఎద్దులకు మొదటి బహుమతి 50వేల రూపాయలు నల్లబోయిన గంగాధర్ యాదవ్ అందజేశారు. రెండవ బహుమతిగా నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల గ్రామం బో రెడ్డి నారాయణరెడ్డి నారాయణరెడ్డి ఎద్దులు నిలిచాయి, వీరికి 40వేల రూపాయలు అందజేశారు. మూడో బహుమతిగా గుండం చెన్నారెడ్డి ఎద్దులు గెలిచాయి, వీరికి 35 వేల రూపాయలు అందజేశారు. నాలుగో బహుమతిగా వీరికి30 వేల రూపాయలు అందజేశారు. ఐదో బహుమతి 25 వేల రూపాయలు అందజేశారు. ఆరో బహుమతి20 వేల రూపాయలు బహుమతులు అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఇలా 12 బహుమతులు అందజేశారు. మిగతా పది జతల ఎద్దులకు 2000 అందజేశారు.మహిళా కోలాట బృందంనిర్వహించారు. అర్చకులు గంగాభవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందజేశామని గంగ భవాని కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం నుంచి మూడు గంటల వరకు చల్లభసాయపల్లె మాజీ సర్పంచ్ సంఘన లక్ష్మినారాయణ రెడ్డి ధర్మపత్ని మాజీ సర్పంచ్ నారాయణమ్మ, కుమారుడు సంఘన హరినాథ్ రెడ్డి ధర్మబత్తి చంద్ర కళావతి సర్పంచ్ వారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# విశిష్ట చరిత్ర కలిగిన ఆలయం ప్రొద్దుటూరు అగస్త్యేశ్వరాలయం

## సాక్షాత్తు అగస్త్య మహామునిచే ప్రతిష్ఠితమైన స్వామి ... కోరిన కోర్కెలు తీర్చే అగస్త్యేశ్వరుడు, రాజరాజేశ్వరీ దేవి నేటి నుంచి స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణ నడిబొడ్డున వెలసిన శ్రీ అగస్త్యేశ్వరస్వామి ఆలయం విశిష్ట చరిత్ర కలిగిన ఆలయాల్లో ఒకటి. సాక్షాత్తు అగస్త్య మహాముని చే ప్రతిష్ఠితమైన ఈ ఆలయంలో మూలవిరాట్టులు అగస్త్యేశ్వర స్వామి, రాజరాజేశ్వరి అమ్మవారు భక్తులు కోరిన కొర్కెలు తీర్చే దేవతలుగా ప్రసిద్ధి చెందారు. పూర్వం అగస్త్య మహాముని ఈ ఆలయంలో శివలింగాన్ని ప్రతిష్టించడంతో ఈ ఆలయంలోని శివలింగానికి అగస్త్యేశ్వరస్వామిగా పిలవబడుతూ భక్తుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్నారు. ఈ ఆలయాన్ని ఎనిమిదవ శతాబ్దంలో తెలుగు చోళరాజు నిర్మించడం జరిగింది. 1948 సంవత్సరంలో విజయ నగర రాజు ఉమ్మడి నరసింహరాయల సైనికాధికారి రసానాయకుడు అగస్త్యేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడం జరిగింది. 120 అగుడుల పొడవు 140 అడుగుల వెడల్పు తో ఎత్తైన ప్రాకారములు కలిగి నాలుగు దిక్కుల నాలుగు రాజగోపు రాలతో నిర్మించారు. ఒక్కొ రాజగోపురంపై సువర్ణ మిళితమైన ఐదు కలశాలను నాలుగు గోపురాలపై ప్రతిష్టించారు. 1966 లో కంచి కామకోటి పీఠాధిపతి చంద్రశేఖరేంద్ర సరస్వతి 1988లో జయేంద్ర సరస్వతి అగస్త్యేశ్వర స్వామిని సేవించి రాజగోపురంపై బంగారు కలశాల ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవాలను నిర్వహించారు. తూర్పు రాజగోపురం పై పుష్పగిరి పీఠాధిపతి విద్యా నృసింహా భారతీ స్వామి వారు బంగారు కలశాలను ప్రతిష్ఠించారు. ఉత్తర దక్షిణ రాజగోపురాలపై బంగారు కలశాలు ఏర్పాటు చేశారు.

**అగస్త్యేశ్వరస్వామి, రాజరాజేశ్వరిదేవి గుడి:**

ఈ ఆలయాలకు ప్రత్యేక గుడి, గర్భగుడి అంత రాలయములు ఉన్నాయి. రెండు ఆలయాలను కలుపుతూ ఒకే ముఖ న్ని నిర్మించారు. మొదటి గర్భ గుడిలో మూడు అడుగుల ఎత్తుగల అగస్త్యేశ్వరస్వామిని లింగ రూపంలో ప్రతిష్ఠించారు. రససిద్ధికి సంబంధించిన గుంటలు కూడా ఈ శివలింగంపై ఉన్నాయి. అంతరాల యంలో వీరభద్రుడు, కార్తికేయుడు, గణపతి విగ్రహాలు ఉన్నాయి. వీరభద్రుడు సమభంగ స్థానంలోని లుచుకుని ఎనిమిది హస్తాలతో భక్తులకు దర్శన మి స్తాడు. కార్తికేయుడు నెమలి పై కూర్చుని 12 హస్తాలతో ఆరు తలలను కలిగి ఉన్నాడు. ఎడమ వైపు గర్భగుడిలో రాజరాజేశ్వరి మాత భక్తులకు దర్శన మిస్తుంది.

**కోదండరామ స్వామి ఆలయం:**

ప్రధాన ఆలయానికి ఎడమ వైపున కోదండరామ స్వామి ఆలయాన్ని నిర్మించారు. గర్భగుడిలో సీతారాములు, లక్ష్మణుడు, ఆంజనేయ స్వామి విగ్రహాలు ఉన్నాయి. శ్రీరామడు, అభయముద్రలో, సీతాదేవి కమలం చే తపట్టి ప్రసన్నంగా దర్శనమిస్తారు. వినాయకుడు, భీమలింగేశ్వరుడ, పార్వతీదేవి, సుబ్రమణ్యం, శంకరా చార్యులు, అయ్యప్పస్వామి బాలాలయాలు ఉన్నాయి. దక్షిణామూర్తి, వీరభద్రుడు, కాలభైరవుడు, చండీశ్వరుడు.గాయత్రీమాతవిగ్రహాలను ప్రతిష్టించారు.

**శివతాండవ స్పూర్తి ఈ అగస్త్యేశ్వరుడే...**

14 భాషల్లో నిష్ణాతులైన శతాధిక గ్రంథకర్త పుట్టపర్తి నారాయణ చార్యులకు ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చిన శివతాండవం కావ్య సృష్టికి మూలం ఈ ఆలయంలోని అగస్త్యేశ్వరుడే. నారాయణా చార్యుల వారు ఆలయంలో కూర్చుని అంతర్గతంగా స్వామివారిని దర్శిస్తూ అమితానందం పొందేవాడు. రోజూ స్వామివారిని 101 ప్రదక్షణలు చేసి శివతాండవం కావ్యాన్ని రచించారు. ఆలయ ప్రాంగణంలో పుట్టపర్తి నారాయణాచార్యుల స్మృతికి చిహ్నం ఏర్పాటు చేశారు. కార్తీక, మాఘ మాసంలో విశేష పూజలు, ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు, దసరా శివునికి ప్రీతికరమైన కార్తీక, మాఘ మాసాలలో ఆలయంలో విశేష పూజలు నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను వాహనసేవ, రథోత్సవంతో నిర్వహిస్తారు. దసరా ఉత్సవాలను, గణేష్ చతుర్దిని వైభవంగా నిర్వహిస్తారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నీరు కార్చే ప్రయత్నం చేయడం తగదు

## ఆర్‌పిఐ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ అడ్వకేట్ వై. రమేష్ బాబు

**కడప మేజర్‌న్యూస్:** షెడ్యూల్డ్ కులాలు క్రైస్తవ మతం లోకి మారితే ఎస్సీ హోదా రద్దు అవుతుందని గత రెండు రోజుల క్రితం ఏపి హైకోర్టు తీర్పు చెప్పడం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం నియమ నిబంధ నలకు పూర్తి వ్యతిరేకమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఏపి రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ అడ్వకేట్ వై రమేష్‌బాబు అన్నారు శనివారం తన కార్యాలయం ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అనాదిగా హిందూ మతంలో అంటరాని తనాన్ని ఎదు ర్కొంటున్న ఎస్సీలు క్రైస్తవంలో వివక్షత లేదని పోతున్నారన్నారు. అయితే సామాజిక అంటరాని తనాన్ని సృజించని జడ్జీలు, షెడ్యూల్డ్ కులాల వ్యక్తులు క్రైస్తవ్యాన్ని స్వీకరిస్తే ఎస్సీ హోదా రద్దు అవు తుందని తీర్పు ఇవ్వడం దుర్మార్గ మన్నారు. దీనిని ఆర్‌పిఐ తీవ్రంగా వ్యతిరేకి స్తుందని చెప్పారు. భారత రాష్ట్రపతి జారీ చేయు, 341 అధికరణ ప్రకారం ఆయా రాష్ట్రాల జాబితాలో ఎస్సీ కులాలను విడుదల చేస్తుం దని చెప్పారు. అది కుల ఆధారితంగానే ఉంటుందని పేర్కొన్నారు. 1973 లో ఏపి ఉమ్మడి రాష్ట్రం విడుదల చేసిన జీవో ప్రకారం ఎస్సీలు క్రైస్తవ మతం స్వీకరిస్తే విద్యా, ఉద్యోగాల్లో మాత్ర మే బీసీసీ హోదా కింద పరిగణించ బడతారని చెప్పడం జరిగిందన్నా రు.అయితే ఎస్సీలు సామాజికంగా, సాంకేతిక పరంగా పరిశీలించినా వారు ఎస్సీ జాబితాలోనే ఉంటా రని గుర్తు చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కూడా ఇలాంటి కేసులకు సంబంధించి కుల ప్రాతిపదికనే చూడాలని కోర్టులు తీర్పు ఇచ్చారని తెలిపారు. ఇందులో భాగంగా మహమ్మద్ వర్సెస్ దర్బార్ సింగ్ గురువు కేసులో సుప్రీంకోర్టు సివిల్ అప్పీల్ 4870/2015లో దళితులు, గిరిజనులు చర్చీలకు మసీదులకు, దేవాలయాలకు వెళ్లినంత మాత్రాన కులం మారదని తీర్పు చెప్పిందన్నారు.



అంతేకాకుండా హర్యానా, పంజాబ్, చండీగఢ్ ఈ పి నెంబర్ 1/2012 కేసులో ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లో ఎన్నిక లకు సంబంధించి ఒక వ్యక్తి సుప్రీం కోర్టును ఆశ్రయించగా కులం మాత్రమే వర్తిస్తుందని,మతం ఆధారంగా పరిగణించ బడరని తీర్పు చెప్పిందన్నారు. కాబట్టి చర్చీల కు పోయినంత మాత్రాన కులం మార దని స్పష్టం చేశా రు.బీసీసీ అనేది విద్యా, ఉద్యోగా లకే వర్తిస్తుందని, సామాజిక పరంగా కులానికే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.కాబట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కులం తోనే నమోదు చేయ బడతాయని స్పష్టం చేశారు దళితులను అణగదొక్కేందుకు ఇలాంటి తీర్పులు రావడం బాధా కరమన్నారు.

# దళిత బహుజన ఉద్యమనేత యల్. డీ. కానిస్టాంటెన్ సేవలు మరువలేనివి




**కలసపాడు మేజర్‌న్యూస్:** దళిత బహుజన.ఉద్యమ. నాయకులు స్వర్గీయ ఎల్‌డి కాన్‌స్టావ్‌టైన్ పేద బడుగు బలహీనర్గాలకు చెందిన పేదల పక్షాన నిలిచి వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ద్వార వారికి రావలసిన రాయితీల పై అవగాహన కల్పించి వారి అభ్యున్నతికి ఎంతోకృషి చేసిన మహనీయులు ఎల్.డీ. కాన్‌స్టాన్‌టైన్ సేవలు మరువలేనివని సీనియర్ దళిత నాయకులు “దళిత వెల్ఫేర్ సొసైటీ” అధ్యక్షుడు.ఓ ఎస్ వి ప్రసాద్ పేర్కొన్నారు. కాన్స్టాంటైన్ 17వ వర్ధంతి సందర్భంగా కలసపాడు మండలంలోని తెల్లపాడు లో బలహీన వర్గాల అభ్యుదయ సేవా సంస్థఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు యోహాను మాట్లాడుతూ ఎల్‌డీ కానిస్టెన్ టైన్, సేవలు గత అర్ధ శతాబ్దిగా ఆయన చేసిన సేవలను నెమరు వేసుకుంటూ ఆయనసేవలను,కొనియాడారు. నందలి సంఘమిత్ర కాన్ స్టెన్ టైన్ గారి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు గత అర్ధ శతాబ్ది కాలంగా పేద బడుగు బలహీన వర్గాలుఎన్నో సంవత్సరాల కాలంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా దళిత గిరిజన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ చేపట్టిన ఎలాంటి దోపిడీ దారుల దగాకోరు దారుల కుట్రలు,కుతంత్రాలను ఎప్పటి కప్పుడు ఎదుర్కొంటూ పేద బడుగు వర్గాల ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయులలో ఒకరుగా పేదల హృదయాల్లో కాన్ స్టాన్ టైన్ స్థిరంగా నిలిచారని పేర్కొన్నారు. అనగారిన వర్గాల పీడిత జనోదరణకై అహర్నిశలు శ్రమించి తన మేధా సంపత్తితో వినాశికర విద్రోహ శక్తులను ఎదిరించి దళితులకు సరైన మార్గాన్ని చూపించిన మహొన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తితో నిరూపేద జీవులైన వారి కొరకు తన జీవితాన్నే దళిత జన అభివృద్ధి కొరకై అంకితం చేసిన త్యాగధనుడు మన జిల్లా ప్రజలకు దళిత జన ప్రియుడైన స్వర్గీయ ఎల్ డి కాన్స్టాంటైన్ గారి 17వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఇవే కృతజ్ఞతాంజలులు తెలిపారు. ఈ కార్య క్రమంలో సంఘమిత్ర సొసైటీ అధ్యక్షుడు సొద్దల పెంచలయ్య, బాస్ స్వచ్ఛంద సేవా సంస్థ దళిత నాయకులు ముళ్ళపాటి పిచ్చయ్య సిపిఐ ఏరియా కార్యదర్శి పి బాలు వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షులు యన్. నాగేశం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కేసి మునెయ్య, దళిత నాయకుడు యువనేత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సైకాలజీ ఉచిత స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో రూపొందించిన సైకాలజీ స్టడీ మెటీరియల్ ను శనివారం ఉదయం యుటిఎఫ్ భవన్లో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ త్వరలో జరగబోవు డీఎస్సీ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని తక్కువ సమయంలో సైకాలజీ సబ్జెక్టును పూర్తిగా అవగాహన చేసుకునే విధంగా డీఎస్సీ అభ్యర్థులకు కొరకు మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు గారు రూపొందించడం జరిగిందని తెలిపారు. కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా 14 సంవత్సరాల పాటు పని చేయడంతో పాటు ఎంతోమంది ఉద్యోగాస్తులకు శిక్షణ ఇచ్చి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన వ్యక్తి కె ఎస్ లక్ష్మణరావు అని తెలిపారు. ఈయన నిరంతరం పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు కెరీర్ గైడెన్స్ అందిస్తుంటారని తెలిపారు. లక్ష్మణరావు ఆధ్వర్యంలో శిక్షణ పొందిన అనేకమంది ఉద్యోగాలను పొందడంతో పాటు సామాజిక సేవలో భాగస్వాములయ్యారని తెలిపారు.ప్రస్తుతం డీఎస్సీ కి తక్కువ సమయం ఉన్నందువన సైకాలజీలో ఎక్కువ మార్కులు పొందడానికి ముఖ్యమైన



అంశాలను పొందుపరుస్తూ చాలా సులభంగా అర్థమయ్యే విధంగా మెటీరియల్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మెటీరియల్ డీఎస్సీ అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కావలసిన వారు యూటీఎఫ్ కడప జిల్లా శాఖను సంప్రదించి పొందగలరని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు సివి రమణ, ఏజాస్ అహ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, కేదార్నాథ్, నాగిరెడ్డి, ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అపార నష్టం

## మూడు రోజుల పాటు అంధకారంలో గ్రామాలు



**బద్వేలు మేజర్‌న్యూస్ :** గత మూడు రోజుల నుండి గంటపాటు పకృతి వైపరీత్యానికి తల్లడిల్లిన కామసముద్రం పంచాయతీ వేములూరు పంచాయతీ ముత్తుకూరు మాడపూరూ మన్నె వారి పల్లె కమలాకూరు వరికుంట గ్రామపంచాయతీలో తాగేదానికి గుక్కెడు మంచినీరు లేక తల్లడిలిన గ్రామీణ ప్రజలు విద్యుత్తు సిబ్బంది లక్ష్యంతోనే గతంలో ఎన్నడూ ఎరగని దౌర్భాగ్య స్థితిలో గ్రామీణ ప్రజలు,గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులను చూసి రాజీనామాకు సిద్ధమైన కొన్ని గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు గమనించిన మండల స్థాయి నాయకులు రితీష్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం




# అసంఘటిత కార్మికుల అవగాహన వారోత్సవాలు

**కడప, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప, డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు, ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు వివిధ రంగాలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు అవగాహన కార్యక్రమాలు వారోత్సవాలను శనివారం నుండి 07వ తేదీ వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. మూడవ రోజు అయిన 03-05-2025 వ తేదీన కడప నగరం అప్సర సర్కిల్ నందు అసంఘటిత కార్మికులకు / వ్యవసాయ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, గృహ కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టపరమైన సహాయం, ఆస్తి వివాదాలు, బాల కార్మికులు, ఉద్యోగి-యజమాని సమస్యలు, అసంఘటిత కార్మికులు ఈ-శ్రమ కార్డుల పట్ల అవగాహన పెంచుకోవాలి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, అసంఘటిత కార్మికుల యొక్క సమస్యలను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం, ఉచిత న్యాయ సహాయము, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలపై అవగాహన కలిగించారు. కనీస వేతనాల చట్టం మరియు పని వేళలు మొదలగు వాటిని వివరించారు,




ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ మరియు ఇతర నిబంధన చట్టం గురించి వివరించారు, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు, న్యాయసేవాధికార సంస్థ యొక్క విధి విధానాలు తెలియజేశారు, పార లీగల్ వాలంటరీ లు, ప్యానల్ న్యాయవాదుల , లీగల్ ఎయిడ్ క్లినిక్స్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం యొక్క విధి విధానాలు తెలియజేశారు. లోక్ అదాలత్, లోకాయుక్త, ఉపయోగాలు తెలియజేశారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారులు శ్రీనివాసులు మరియు శైలజ, పారా లీగల్ వాలంటరీలు ఈశ్వరయ్య మరియు సురేష్ సహాయం మరియు అసంఘటిత కార్మికులు పాల్గొన్నారు.